# పల్లి గంగమ్మ పల్లకి ఉత్సవంలో పల్లకి మోసిన నరసింహారెడ్డి పెద్దాయన



**కమలాపురం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 30 :** కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, పెద్దాయన నరసింహారెడ్డి కార్యకర్తలు, రైతులకు ప్రజలకు, ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పాత సంవత్సరపు జ్ఞాపకాలను నెంబరు వేసుకుంటూ కొత్త ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగు వేస్తున్న సమయంలో ఈ సంవత్సరం వర్షములు బాగా పడి రైతులు పాడిపంటలతో కొత్త ధాన్యంతో సుఖ సంతోషాలలో ఆశలు నెరవేరాలని ఎమ్మెల్యే కొనియాడారు. పెద్దాయన పుత్తా నరసింహారెడ్డి కమలాపురం నియోజక వర్గంలోని ప్రతి కుటుంబానికి నాయకులకు ప్రజలకు కార్యకర్తలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు, మహిళలకు, ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీశ్రీశ్రీ కొండ గంగమ్మ తల్లి జాతరలో పల్లి గంగమ్మ పల్లకి ఉత్సవం సందర్భంగా నరసింహారెడ్డి పెద్దాయన, చైతన్య రెడ్డి పల్లకి ఉత్సవం లో పాల్గొన్నారు. తర్వాత బండలాగు పోటీలలో పాల్గొన్న రైతులను ఆత్మీయతతో పలకరించి అందరికీ ఆదర్శవంతంగా అచ్చం పంచ కట్టులో ఎంతో ఆకర్షణగా నిలిచారు. కారులతో కలిసి రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు & శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప
## అన్నమయ్య జిల్లా

## ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి, స్వీట్లు, మజ్జిగ పంపిణీ





**విజయవాడ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 30 :** ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో విజయవాడ స్థానిక శివాలయం సెంటర్ భవానిపురం లో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఇక నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మొదట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సేవా సంఘం, అధ్యక్షుడు నరేష్ కుమార్ రెడ్డి ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రజల అందరికీ ఉగాది నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలుతరఫున తెలియజేశారు. అనంతరం శివాలయం సెంటర్ భవానిపురం విజయవాడలో ఉగాది పర్వదినాన స్వీట్లు, మజ్జిగ, పంపిణీ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో దాదాపు వెయ్యి మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బిగ్ కార్ నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటరెడ్డి , సహాయ కార్యదర్శి సుబ్బారెడ్డి, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జి సుబ్బారెడ్డి ,ఎస్ శ్రీనివాస్ రెడ్డి ,యోగి రెడ్డి నరసింహారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి ఎం, పిచ్చిరెడ్డి బ్రహ్మారెడ్డి జయరాం రెడ్డి వెంకట్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనంత రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు, భారీ ఎత్తున ప్రజలు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి ఓ ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'శ్రీ విశ్వావసు' నామ సంవత్సర 'ఉగాది' ఉత్సవాలు





**అనంతపురం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 30 :** కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా అధికారులు.. సంప్రదాయ వస్త్రాలైన తెల్ల చొక్కా, పంచెకట్టు, కండువాలు ధరించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు హాజరు.. ఎద్దులబండితో ఊరేగింపు, ప్రత్యేక పూజలు, ఉగాది పచ్చడి సేవనం, కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణం, తదితర కార్యక్రమాలతో ఘనంగా ఉగాది ఉత్సవాలు నిర్వహణ.అన్ని రంగాల్లో జిల్లాని ప్రగతి బాటలో తీసుకెళ్లేందుకు కృషి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆదివారం ఉగాది వేడుకలు - 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయ వస్త్రాలైన తెల్ల చొక్కా, పంచెకట్టు, కండువాలు ధరించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ముందుగా కలెక్టరేట్ ముఖద్వారం వద్ద ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దులబండిలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వయంగా రెవెన్యూ భవన్ వరకు నడుపుకుంటూ విచ్చేయగా, వారిని మంగళ వాయిద్యాలతో డిఆర్ఓ, ఆర్డీఓ, జిల్లా అధికారులు, తదితరులు స్వాగతించారు. అనంతరం రెవెన్యూ భవనంలో ఉగాది ఉత్సవాలను పండితుల మంత్రోచ్చారణల మధ్య జ్యోతి ప్రజ్వలన గావించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. తదనంతరం చిన్నారుల నిర్వహించిన సాంస్కృతిక ఆకట్టుకున్నాయి. ఆ తరువాత ఏలూరు ఎంగన్న ఆధ్వర్యంలో రాధారాం, చంద్రశేఖర్ శాస్త్రి, వెంకటేశ్వర ప్రసాద్, వన్నప్పలతో కవి సమ్మేళనం ఆద్యంతం ఆసక్తిగా సాగింది. అనంతరం శ్రవణానందంగా ఎన్.సీతారామమోహన్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాస్త్రోక్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉగాది ఉత్సవాలు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్ తరఫున జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారన్నారు. 3వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో అత్యంత తొందరగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపేందుకు ముఖ్యమంత్రి తపన పడుతున్నారని, అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు చిత్తశుద్ధితో వేగంగా పనిచేయాలన్నారు. వచ్చే సంవత్సరం ప్రణాళికలో భాగంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ని స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ గా చేపట్టాల్సి ఉందన్నారు. హార్టికల్చర్ లో జిల్లా తలసరి ఆదాయం రాష్ట్రంలోని గోదావరి జిల్లా కన్నా ఎక్కువగా ఉందని, దీనిని సంతృప్తి స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేస్తామన్నారు. అన్ని రంగాల్లో జిల్లా టాప్6లో ఉండేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే 46 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంకుని తయారు చేశామని, రాష్ట్రంలో ల్యాండ్ బ్యాంకుని తయారుచేసి అందించిన మొట్టమొదటి జిల్లా అనంతపురం జిల్లా అని అన్నారు. ల్యాండ్ బ్యాంక్ తయారు కి కృషి చేసిన జాయింట్ కలెక్టర్ ని, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. అన్ని రంగాల్లో జిల్లాని ప్రగతి బాటలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, ఇందులో అందరూ భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా ఆనందంగా ఉండాలని, జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ సందర్భంగా రజక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, తదితరులు జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అందరికీ వేద పండితులు ముచ్చుకోట కోదండపాణి, శివారం మఠం నాగరాజు, కరణం కిషోర్, పూజారి రామకృష్ణ లచే వేదఆశీర్వచనాలు అందించారు. తదనంతరం వేద పండితులకు జిల్లా కలెక్టర్, జెసి సన్మానం చేశారు. ఆ తరువాత కవులను, కళానికేత శ్రీ నిత్య కళానికేతన్ సంస్థ వ్యవస్థాపకులు సంధ్యామూర్తిని, భరతనాట్యం కళాకారిని కుమారి దివ్యశ్రీని, కూచిపూడి కళాకారిని కుమారి కావ్య, అన్నమాచార్య కీర్తన పాడిన కుమారి శుభమంగలను వారు సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లా అధికారులు, ప్రజలతో ఫోటోలు దిగారు.

- లిఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, జిల్లా పర్యటక శాఖ అధికారి జయకుమార్ బాబు, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, సిపిఓ అశోక్ కుమార్, ఎస్డిసిలు ఆనంద్, రామ్మోహన్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు, డిఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, పరిశ్రమల శాఖ ఎడి రాజశేఖర్ రెడ్డి, ఆర్బిఎస్కె అధికారి నారాయణస్వామి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు రియజుద్దీన్, తహసీల్దార్లు హరికుమార్, శ్రీధర్ మూర్తి, శేషారెడ్డి, బ్రహ్మయ్య, మహబూబ్ భాష, ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ అధికారి దుర్మరణం..!!

**నాగర్ కర్నూల్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 30 :** నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి దుర్మరణం చెందారు. అమ్రాబాద్ మండలం శ్రీశైలం హైవేలో పగవరపల్లి. దోమల పెంట మధ్యలో ఎదురుగా వస్తున్న బస్సును కారు ఢీకొట్టింది. అయితే ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, అందులో సుధాకర్ పటేల్ అనే ఐపీఎస్ అధికారి ఉన్నట్లు గుర్తించారు. నాగర్ కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శ్రీశైలం దర్శనానికి వెళ్తున్న మహారాష్ట్ర ఐపీఎస్ అధికారి సుధాకర్ పాతరే, ఆయన బంధువు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఉగాది పండుగ ముందురోజు నల్లమల అడవిలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అమ్రాబాద్ మండలం దోమలపెంట ఆక్టోపస్ వ్యూ పాయింట్ సమీపంలో శ్రీశైలం నుంచి వస్తోన్న ఆర్టీసి బస్సు, బాధితులు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఘటనలో మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి డా సుధాకర్ పాతరే, ఆయన బంధువు భగవత్ కిషన్ రావు పాటిల్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో ఇన్నోవా కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. సమాచారం అందుకున్న ఈగలపెంట పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను కారులో నుంచి బయటకు తీసారు. అనంతరం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాద్ కు తరలించారు. అయితే దారిలో వెల్దండ సమీపంలోనే ఇద్దరు తుదిశ్వాస విడిచారు. మృతదేహాలు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



**ట్రైనింగ్ కోసం ఎన్‌పిఎ హైదరాబాద్‌కు :** ప్రస్తుతం డా,సుధాకర్ పాతరే ముంబై పోర్ట్ జోన్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఆయన డిఐజిగా ప్రమోషన్ పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక విధుల్లో భాగంగా ప్రస్తుతం ఆయన ఎన్‌పిఎలో ట్రైనింగ్ తీసుకుంటున్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు ఉదయం బంధువు భగవత్ కిషన్ రావు పాటిల్ తో కలిసి ఇన్నోవా కారులో ప్రయాణం అయ్యారు. మరి కొన్ని నిమిషాల్లో శ్రీశైలం చేరుతామనగా మృత్యువు కబళించింది. డా.సుధాకర్ పాతరే మరణ వార్త తెలియడంతో ఆయన కుటుంబంలో విషాదం నిండుకుంది. డా.సుధాకర్ పాతరే మృతిపట్ల ముంబై పోలీస్ కమిషనర్ వివేక్ సంతాపం తెలిపారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరికీ శుభాలను తీసుకురావాలి



**కర్నూలు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 30 :** కర్నూలు జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం జిల్లాలో త్వరలోనే 2 ముఖ్యమైన ప్రాజెక్టు లకు గ్రౌండింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టీ.జీ.భరత్ విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరికీ శుభాలను తీసుకురావాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టీ.జీ.భరత్ ఆకాంక్షించారు.ఆదివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దావోస్ పర్యటన అనంతరం ఈ మధ్యన 2 ముఖ్యమైన ప్రాజెక్టు లు జిల్లాలో ఏర్పాటు చేసుందుకు గాను కృషి చేశామన్నారు.. త్వరలోనే వాటిని గ్రౌండింగ్ చేసే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి కోరారు... గత సంవత్సరంలో వర్షాలు బాగా కురిసాయని, ఎటువంటి నీటి సమస్య లేదన్నారు... ఈ సంవత్సరంలో, రానున్న సంవత్సరాల్లో కూడా ఎటువంటి నీటి సమస్య లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గారు తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారు.. అదే విధంగా ఈరోజు సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పి4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు.. అమరావతికి సంబంధించిన రైతులు ఏ విధంగా లబ్ధి పొందుతున్నారనే విషయాన్ని తెలియజేసేందుకు పి4 కార్యక్రమం యొక్క ఉత్తమ ఉదాహరణ అన్నారు.. ఆ ఆలోచనను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా ప్రారంభిస్తున్నారన్నారు... ఈ కార్యక్రమం గొప్ప విజయం సాధించాలని ఆశిస్తున్నాను అన్నారు... ప్రజలను ఈ కార్యక్రమంలో కలుపుకొని వేలలో, లక్షలో కాకుండా కోట్లలో కూడా సంపాదన సృష్టించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు. 1953 నుండి 1956 వరకు కర్నూలు జిల్లా రాజధానిగా ఉండేదన్నారు.. కర్నూలు జిల్లాను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గారు దృష్టి సారించారన్నారు. అందులో భాగంగానే హై కోర్టు బెంచ్ ఏర్పాటు కూడా ప్రాసెస్ లో ఉందన్నారు.. అమరావతి లో హై కోర్టు ఏ విధంగా ఐతే వస్తుందో దానికి ధీటుగా కర్నూల్ లో హై కోర్టు బెంచ్ నిర్మాణం జరగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గారు క్యాబినెట్ లో ఆమోదించడం జరిగిందన్నారు.. అదే విధంగా రాష్ట్రంలో 3 నోడ్స్ ఉన్నాయని, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అని నోడ్స్ రావడం అనేది అదృష్టంగా భావించాలని అందులో కర్నూలు ఓర్వకల్లు లో రావడం అనేది మరింత అదృష్టంగా బావించాలన్నారు.. రానున్న రోజుల్లో ఇక్కడ చాలా పరిశ్రమలు వస్తాయని యువత కి జిల్లాలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు... 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తమనే హామీ ఇవ్వడం జరిగిందని ఖచ్చితంగా ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది, రంజాన్, క్రిస్మస్ తదితర పండుగలు అన్నిటిని మన ఆచారాలు, సాంప్రదాయాలు, సాంస్కృతినీ రానున్న తరానికి వాటిని తెలియచేసే విధంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారాన్నారు.. ఉగాది అంటే యుగానికి ఆది అని ఉగా అంటే నక్షత్ర గమనానికి ఆది అని అన్నారు... ప్రతి సంవత్సరం ఉగాది పండుగను కొత్త సంవత్సరం తెలుగు సంవత్సరం ఆది గా ప్రారంభించుకుంటామన్నారు... ఆధునిక సమాజం తీసుకున్న లేదంటే ఇంకొక సమాజం తీసుకున్న కొన్ని ఆచారాలు, కట్టుబాట్లు, సాంప్రదాయాలు ఉంటాయన్నారు. వీటన్నిటిని మన తరం నుండి ఇంకొక తరానికి అందించడం జరుగుతుందన్నారు.... ఆచారాలు, కట్టుబాట్లు, సాంప్రదాయాలు అని నృత్యం, కవిత, రచన తదితర వివిధ రూపాల్లో వచ్చే తరానికి అందించడం జరుగుతుందన్నారు... కాలక్రమేణ ఈ సాంప్రదాయాలు అన్నీ కూడా జాతీ, దేశం, సమాజం లో సాంస్కృతిగా మార్చిందన్నారు... ఆచారాలు, కట్టుబాట్లు, సాంప్రదాయాలు అనేవి ఒక తరము నుండి ఇంకొక తరానికి సంస్కృతిగా వ్యాపిస్తాయన్నారు.. సంస్కృతి అనేది కొన్ని వేల సంవత్సరాల తర్వాత నాగరికతగా మారిపోతుందన్నారు.. అందుకు గాను గానం, గీతం, కవిత లాంటి వివిధ రూపాల వాటిని వచ్చే తరానికి అందించడం అనేది ముఖ్యమన్నారు.. ఉగాది పండుగ సందర్భంగా కర్నూలు జిల్లా ప్రజలందరూ, రాష్ట్రం దేశం ప్రపంచం అంతా కూడా అందరు కూడా మానవ జాతి అంత కూడా సుఖ సంతోషలతో ఉండాలనీ ఇలాగే మనమందరం కూడా ముందుకు వెళ్లాలన్నారు... దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా ఉండాలని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా ముందు ఉండాలని కోరుకుంటునన్నారు. గత 9 నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా అన్ని రంగాలలోను ముందుంది అన్నారు.. పెన్షన్ పంపిణీలో, సీసీ రోడ్ల నిర్మాణాలలో ఇంకా అనేక విషయాల్లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచామన్నారు.. అదే విధంగా ఈ సంవత్సరం వృద్ధి రేట్ 11.56 శాతం వచిందన్నారు.. ఈ విశ్వావసు నామ సంవత్సరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నిర్దేశించిన లక్ష్యం మేరకు 16 శాతం సాధించే విధంగా ప్లాన్ చేసుకున్నామన్నారు.. ఇండస్ట్రియల్ కారిడార్ లో ఒక నోడ్ గా ఓర్వకల్లు ఉండడం సంతోషంగా ఉందన్నారు.. పరిశ్రమల శాఖ మంత్రివర్యులు రానున్న రెండు సంవత్సరాలలో అనేక పరిశ్రమలు జిల్లాకు తీసుకొని వచ్చే విధంగా కృషి చేస్తున్నారన్నారు.. జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అని రకాల చర్యలు తీసుకుంటామన్నారు...

**వేద పండితునికి అర్చకులకు సన్మానం :** శ్రీ విశ్వావసు నామ సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేయుచున్న ఒక వేద పండితుడికి

# శ్రీ చెంగాళమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన పూజలు చేసిన ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ



**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 30 :** శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం సూళ్లూరుపేట పట్టణంలోని శ్రీ చెంగాళమ్మ అమ్మవారి దేవస్థానంలో ఉగాది పండుగ సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ శ్రీ చెంగాళమ్మ అమ్మవారిని దర్శించుకుని లక్ష కుంకుమార్చన పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ చెంగాలమ్మ అమ్మవారి దయతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి తిరువూరు సుధాకర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్,దొరవారిసత్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు,టీడీపీ నాయకులు బొమ్మన పళణి, పచ్చ మాధవ నాయుడు,ఏజీ కిషోర్,చిట్టేటి పెరుమాళ్, అలవల శ్రీనివాసులు, ముప్పాళ్ళ శ్రీహరిరెడ్డి,రాజ సులోచనమ్మ,పరసా రాజ, హనుమంత్ రావు,మేడ సాయి నారాయణ,ఇ ఎ సురేష్,శ్రీధర్, వెంకటేశ్వర్లు రెడ్డి,మునుస్వామి, చీమలదిన్నె రమణయ్య,చెన్నం శ్రీనివాసులు,కొండల రావు, కూటమి పార్టీ నాయకులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైను లీకేజీలు యడపూడి మండల పరిషత్ పాఠశాల ముందు పట్టించుకోని అధికారులు

### పిల్లలకు అంటూ వ్యాధులు ప్రబలతాయన్న ఆందోళనలో స్థానికులు కలుషితమవుతున్న తాగునీరు



**పెళ్లకూరు, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 30 :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం యడపూడి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ముందు తాగునీరు పైపులైను లీకు అయి తాగునీరు కలుషితమవుతుంది. అటు పాఠశాల ముందు డ్రైనేజీ తలపిస్తుండడంతో పిల్లలకు అంటూ వ్యాధులు ప్రబలతాయన్న ఆందోళనతో స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు, పాలకులు తాగునీటి పైపులైను లీకేజీలు మరమ్మత్తుల చేయించి పాఠశాల యందు పారిశుధ్యం లేకుండా చేసి పాఠశాల యందు పరిశుభ్రంగా చేయాలని చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మందుబాబులకు నిలయం.. జంగంపల్లి తాటివనం



**కమలాపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 30 :** కమలాపురం మండలం చదివి రాళ్ల పంచాయతీ పరిధిలోని జంగంపల్లి దగ్గర తాటి వనంలో ఆకతాయిలు మందుబాబులకు అడ్డగా మారింది. తాజాగా 6 గంటల సమయంలో గుర్తుతెలియని మందుబాబులు మద్యం సేవించి అక్కడున్న ఎండు గడ్డికి నిప్పంటించారు.. పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడారంతో చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు భయాందోళనకు లోనయ్యారు.. వెంటనే గ్రామ ప్రజలు ఫైర్ సిబ్బందికి తెలియజేయగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.. ప్రజలు ఫైర్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేయండి. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జంగంపల్లి మరియు రామచంద్రపురం గ్రామ ప్రజలు కోరారు.

## కృష్ణమూర్తికి రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం



**విజయవాడ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చ్ 30 :** కడప జిల్లా మైదుకూరు పాత మామిళ్ళ పల్లెకు చెందిన రైతు పందిటి కృష్ణమూర్తి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. కృష్ణమూర్తి వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు అవలంబించి ప్రతి ఏటా గణనీయమైన పంట ఉత్పత్తిని సాధించారు. దాంతో కృష్ణమూర్తి వ్యవసాయరంగానికి చేస్తున్న కృషిని గుంటూరు లామ్ ఫార్మ్ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు గుర్తించి ఉగాది పురస్కారానికి ఎంపిక చేశారు. బహుమతి ప్రధానోత్సవ సందర్భంగా కృష్ణమూర్తికి శాలువా, ప్రశంసా పత్రం, మొమెంటు తో పాటు రూ.5000నగదు బహుమతిని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో అందుకున్నారు.

## గూడూరులో రంజాన్ నెలవంక దర్శనం



**గూడూరు, పెన్ పవర్, మార్చి 30 :** గూడూరు పట్టణంలో రంజాన్ నెలవంక దర్శనమిచ్చిన నేపథ్యంలో ముస్లిం సోదరులలో ఆనందోత్సాహం నెలకొంది. యువత ఉత్సాహంగా బాణాసంచా పేల్చి, ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వాతావరణంలోకి వెళ్లిన ప్రజలు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆనందం పంచుకున్నారు. మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, సమాజంలో శాంతి, ప్రేమ సుస్థిరంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. పట్టణ ప్రముఖులు, మత పెద్దలు ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా పరస్పర ప్రేమ, సౌహార్దంతో పండుగను జరుపుకోవాలని కోరారు.

## డీటీ వెంకట సుబ్బయ్యకు ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శ



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 30 :** అనారోగ్యంతో బాధపడుతున్న డిప్యూటీ తహశీల్దార్ వెంకట సుబ్బయ్యకు తిరుపతి మారుతి శాస్త్ర చికిత్స జరిగింది.సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం మధ్యాహ్నం తిరుపతిలోని మారుతి హాస్పిటల్ కు చేరుకొని చికిత్స పొందుతున్న డిటి వెంకటసుబ్బయ్యను పరామర్శించారు.ఆయన తాజా ఆరోగ్య పరిస్థితిని హాస్పిటల్ వైద్యులలో అడిగి తెలుసుకొని, బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ముని చంద్ర నాయుడు, రవి నాయుడు, కార్తీక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నిజంగా ఆవు పాలు ఇవ్వదు.. నీకు తెలుసా..

## శ్రమతో కూడిన సరియైన మార్గదర్శకం అవసరం



కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 30 : మెల్లగా కళ్ళు మూసుకోండి... దీర్ఘంగా ఊపిరి తీసుకోండి... ఇప్పుడు మన ఇంటికి పాలు ఎలా వస్తాయో ఆలోచించండి... నవ్వండి... చదువుతూ ఉండండి... ఆవు పాలు ఇవ్వదు. ఒక చిన్న కథ ద్వారా 'జీవిత రహస్యాన్ని' తెలుసుకుందాం. ఒక రైతు తన పిల్లలకు చిన్నతనం నుండి ఒక విషయం చెప్పేవాడు," మీ అందరికీ 12 ఏళ్లు వచ్చినప్పుడు, నేను మీకొక జీవిత రహస్యం చెబుతాను."

ఇలా కొన్నేళ్లు గడిచిపోయాయి, పెద్ద కొడుకుకు 12 ఏళ్లు వచ్చిన తర్వాత, ఆ జీవిత రహస్యం ఏంటని కుతూహలంగా తండ్రిని అడిగాడు.

తండ్రి చాలా ఓపికగా, "నేను నీకు ఒక రహస్యాన్నివెల్లడిస్తాను, కానీ అది మీ సోదరులకు చెప్పకూడదు." అని చెప్పాడు.

అప్పుడు అతను ఆ రహస్యాన్ని చెప్పడం ప్రారంభించాడు: "ఆవు పాలు ఇవ్వదు", అని అన్నాడు.

ఇది విన్న కొడుకు చాలా ఆశ్చర్యపోయాడు, నమ్మలేనట్లు , "ఏం అంటున్నావ్?!", అని తండ్రిని అడిగాడు.

రైతు ఇలా చెప్పాడు,

" అవును, నేను చెప్పింది నిజమే, ఆవు పాలు ఇవ్వదు, పాలు మనమే పితకాలి. దాని కోసం తెల్లవారుజామున 4:00 గంటలకు లేచి, పొలానికి వెళ్లి, పేడతో నిండిన కొట్టాల్లో నడవాలి. ఆవు తోకను కట్టాలి, కాళ్ళను పట్టుకుని, బల్లపై కూర్చొని, బకెట్ కింద పెట్టి, పాలు పితకాలి. ఈ పనులన్నీ స్వయంగా మనమే చేయాలి, అప్పుడు పాలు మనకి లభిస్తాయి.

ఇదే జీవిత రహస్యం. ఆవు పాలు ఇవ్వదు. దానికోసం మనం కష్టపడాలి."

ఈనాటి కాలంలో ఆవు తనంతట తానే పాలు ఇస్తుందని భావించేతరం వారు ఉన్నారు. జీవితంలోని విషయాలన్నీ వాటంతట అవే, స్వతంత్రంగా జరిగిపోతాయని అనుకుంటారు.

"నాకేదైనా కావాలంటే అడుగుతాను అంతే .. అన్నీ దొరుకుతాయి" అన్నది వారి మనస్తత్వం. అంటే వారికి ఏది కావాలన్నా సులువుగా, తేలికగా దొరకడం అలవాటైపోయింది.. కానీ వాస్తవం అది కాదు. జీవితం అనేది కోరుకోవడం కాదు, అడగడం కాదు, తీసుకోవడం కాదు.

ఒక వ్యక్తి పొందే వస్తువులు అన్నీ అతని యొక్క ప్రయత్నఫలితమే .

జీవితంలో మనం పొందే ప్రతీ సంతోషం మన కృషి ఫలితమే. శ్రమ లేనితనం నిరాశను సృష్టిస్తుంది. కాబట్టి, మనం ఈ జీవిత రహస్యాన్ని చిన్నతనం నుండి మన పిల్లలతో పంచుకోవాలి. తద్వారా వారికి ప్రభుత్వం లేదా తల్లిదండ్రులు లేదా వారి అందమైన అమాయకపు ముఖాలు జీవితంలో తమకు కావాల్సినవన్నీ సాధించిపెడాతాయనే మనస్తత్వంతో వారు ఎదగరు.అంతా వారి కృషితోనే సాధ్యమవుతుంది అనే విషయం వారికి అర్థమవ్వాలి.

గుర్తుంచుకో.

ఆవు పాలు ఇవ్వదు. దానికి శ్రమ పడాలి

సంపూర్ణ విజయం కోసం, బలమైన ఉద్దేశ్యం, సరైన మార్గం, సరైన మార్గదర్శకత్వం అవసరం. శ్రీరామచంద్ర మిషన్, కన్హా శాంతి వనం, సివి భాస్కర్ రెడ్డి.

## ఆంధ్రప్రదేశ్ సీనియర్ రాష్ట్ర హాకీ జట్టులో ధర్మవరం క్రీడాకారులు



**ధర్మవరం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 30 :** హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఏప్రిల్ 4వతేదీ నుండి 15వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఝాన్సీ నగరంలో జరుగనున్న 15వ పురుషుల జాతీయ సీనియర్ హాకీ పోటీలలో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ధర్మవరం క్రీడాకారులు ప్రశాంత్,లోకేష్,ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బంధనాథం సూర్యప్రకాష్ తెలియజేశారు మార్చి నెలలో గుంటూరు జరిగిన 15వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్లో శ్రీ సత్యసాయి జిల్లా హాకీ జట్టు రెండవ స్థానం సాధించడం జరిగినది. అందులో ప్రతిభ కనబరిచిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు. ఎంపికైన క్రీడాకారులకు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ,బంధనాతం సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షులు. బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్, హాకీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు బీ.వీ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు, ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, ఊకా రాఘవేంద్ర, మహమ్మద్ అస్లాం, ట్రెజరర్ అంజన్న,జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్, అమునుద్దీన్, కిరణ్ అభినందనలు తెలియజేశారు

## ఉగాది సందర్భంగా జనసేనపార్టీ ఆధ్వర్యంలో పిల్లలకు కొత్త బట్టలు పంపిణీ



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, మార్చ్ 30 :** శ్రీకాళహస్తి లోని లంకమిట్ట కాలనీ లో ఈరోజు ఉగాది సందర్భంగా పిల్లలకు కొత్త బట్టలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొట్టే సాయి మాట్లాడుతూ వచ్చేవన్నీ మంచి రోజులనే సానుకూల దృక్పథంతో కొత్త ఏడాదిని స్వాగతిస్తాం, కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతాం, మీ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ రాబోయే కాలంలో గణనీయమైన ప్రగతి సాధించాలి అని తెలిపారు. విశ్వావసు నామ సంవత్సరం తెలుగు ప్రజలందిరిలో సంతోషాన్ని నింపాలని, సకల విజయాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,ప్రతి ఒక్కరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.కూటమి ప్రభుత్వం లో స్థానిక శాసన సభ్యులు సుధీర్ రెడ్డి గారు శ్రీకాళహస్తి అభివృద్ధి కి ఎంతగానో కృషిచేస్తున్నారు అని,ముఖ్యమంత్రి చంద్రబాబు గారు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి నేతృత్వంలో వచ్చే నాలుగు సంవత్సరాల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంతో పనిచేస్తున్నారు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య , జనసేన నాయకులు కుమార్ మాధవ్ మహేష్, గరికపాటి చంద్ర, పగడాల ప్రతాప్, అరిగల వేణుగోపాల్,ఈగల బాలాజీ, గుల్లురు దాము,గూల్లూరు మేఘన,లీలాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభోవపేతంగా "శ్రీ విశ్వావసు" నామ సంవత్సర "ఉగాది" వేడుకలు





**నంద్యాల పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 30 :** రాష్ట్ర ముఖ్యమంత్రి గారి స్ఫూర్తితో జిల్లా అధికార యంత్రాంగం కష్టపడి సమన్వయంతో పని చేస్తే భవిష్యత్తులో నంద్యాల జిల్లా అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంటుందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మంత్రులతో పాటు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తదితర ఉన్నతాధికారులు ఉగాది ఉత్సవాలను పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజాధి కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం పంచాంగ శ్రవణ కర్తలు ప్రవీణ్ కుమార్ శర్మ, శివకుమార్ శర్మల వారి ఉగాది పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారుల ప్రదర్శించిన నృత్యాలను తిలకించి కొనియాడారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తెలుగు సంవత్సరాలలో 39వది అయిన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం... విశ్వాన్నే వశం చేసుకున్న శ్రీమన్నారాయణుడే అంటే ధనం... నంద్యాల జిల్లా ధనధాన్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. యువత అవకాశాలను అందిపుచ్చుకోవడంతోపాటు జిల్లా సుసంపన్నంగా ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు, కవి సమ్మేళనం నిర్వహించిన పండితులను అభినందించారు. అధికారులందరూ సంప్రదాయ వస్త్రాలైన తెల్ల చొక్కా, పంచెకట్టు, కండువాలు ధరించి హాజరు కావడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మనసుకు హత్తుకునే విధంగా అర్థవంతంగా నిర్వహించిన కవి సమ్మేళన పండితులైన గెలివి సహదేవుడు, గ్రందే నరేంద్ర, గంగుల నాగరాజు, ధోనిపూడి నరేష్, నీలం వెంకటేశ్వర్లు, కొప్పుల ప్రసాద్, నీలకంఠమాచారి, మహబూబ్ బాషా, అన్నం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, కిషోర్ కుమార్, శ్రీమతి రత్నలక్ష్మి, మద్దిలేటి, తొగట సురేష్ బాబులను కలెక్టర్, మంత్రులు అభినందిస్తూ శాలువలతో, వివిధ రకాల ఫలాలతో ఘనంగా సత్కరించారు. అలాగే విశిష్ట సేవలందించిన వ్యవసాయ రంగంలో పగిడాల వెంకటేశ్వర్లు, విద్యారంగంలో వైష్ణవ వెంకటరమణ, పరిశ్రమల రంగంలో గెలివి రామకృష్ణ, క్రీడారంగంలో ఎం. మల్లికార్జున, సామాజిక సేవా రంగంలో ఎస్. నాగశేషులను కూడా ఘనంగా సత్కరించారు. బాల భవన్ విద్యార్థులు ప్రదర్శించిన అద్భుత నృత్య ప్రదర్శనకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి 20,000 రూపాయల నగదు పారితోషకాన్ని విద్యార్థులకు బహూకరించారు. ఈ వేడుకల్లో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డిఓ విశ్వనాథ్, అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరికీ శుభాలను తీసుకురావాలి


(3వ పేజీ తరువాయి) ముగ్గురు అర్చకులు ఎం.లక్ష్మీనరసింహ శర్మ వేద పండితుడు స్మార్తక ఆగమం, కె రంగనాథ ఆచార్యులు అర్చకుడు పాంచ రాత్ర ఆగమం, కే సాంబ శివయ్య అర్చకుడు శైవాగమం, శ్రీ వైష్ణవ నరసింహచార్యులు అర్చకుడు పాంచ రాత్ర ఆగమం. శాస్త్రోక్తంగా శాలువతో సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేసి సన్మాన గ్రహీతలైన ఒక్కొక్కరికి రు.10,116/–లు సంభావన, శాలువలు మంత్రివర్యులు, కలెక్టర్ అందచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో 11 మందికి ఉగాది పురస్కారాలు. కవి సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ బివి స్వరూప్ సింహ, కళ్యాణదుర్గం స్వర్ణలత, నరేంద్ర దీపక్, కెంగలి మోహన్, కర్ణాటక చంద్రమౌళిని, ఇనాయతుల్లా ను శాలువలతో సన్మానించి మెమొంటోళ్ల ను మంత్రి , కలెక్టర్ అందచేశారు.. అదే విధంగా సాంస్కృతి కార్యక్రమాలు, సంగీత కార్యక్రమాలు నిర్వహించిన వారికి, గురువయ్య బృందాలకు, మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శాలువలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య కళా రంగంలో, విశిష్ట సేవకు గుర్తింపుగా ముని మల్లికార్జున్‌కి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, మార్చ్ 31 :** ఉగాది పండుగ పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా సాహిత్య కళా రంగం లో, విశిష్ట సేవకు గుర్తింపుగా కళారత్న హంస పురస్కారాన్ని శ్రీకాళహస్తి వాస్తవ్యుడు కొండ మిట్టకు చెందిన మునికృష్ణయ్య సులోచన కుమారుడు ముని మల్లికార్జునకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈరోజు విజయవాడలో సంగీతం విభాగంలో ఈ అవార్డు అందుకున్నారు. ముని మల్లికార్జున్ గురించి... కర్ణాటక మ్యూజిక్ డోలులో సర్టిఫికేట్ కోర్సు, శ్రీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ నుంచి డిప్లమా ఇన్ డోలు పూర్తి చేసి శ్రీకాళహస్తి ఆలయంలో భజంత్రీ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆల్ ఇండియా రేడియో బి గ్రేడ్ ఆర్టిస్టుగా గుర్తింపు పొందాడుఅలాగే వీరి గురువైన శ్రీకాళహస్తి ముని రాజా, మరియు డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారుఅలాగే వీరు అనేక స్టేజిలలో తమ భజంత్రీలతో వివిధ సాధనలు చేశారు దీన్ని గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విధిగా అవార్డు అందించింది. ముని మల్లికార్జున్ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు, మా గురువుల ఆశీర్వాదంతో ఈ సాధన సాధించానని, అలాగే ఈ యొక్క ప్రోత్సాహం నేను ఇంకా ముందుకు తీసుకెళ్లి మన శ్రీకాళహస్తి పేరు, ప్రతిష్టలు నిలబెడతానని తెలిపారు. ఈ విజయానికి సహకరించిన గౌరవ శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి, శ్రీకాళహస్తి ఆలయ కార్యనిర్వాహణా అధికారి బాపిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే డా.పాశిం రంజాన్ పండగ శుభాకాంక్షలు



**గూడూరు, పెన్ పవర్, మార్చి 30 :** పవిత్ర ఖురాన్ అవతరించిన మాసం జకాత్, ఫిత్రా వంటి విలువైన సేవా నియమాలను పాటిస్తూ, ధానధర్మాలు చేస్తూ.. పేదల ఆకలి తీర్చే పండగ రంజాన్ అని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా నెల రోజులపాటు నిష్ఠతో ఉపవాసాలు చేసిన ముస్లింలందరిపై ఆ అల్లా ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే పాశిం ఆకాక్షించారు. గూడూరు నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మౌనిక మదర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 30 :** నాయుడుపేట పట్టణంలోని రామకృష్ణాపురంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా మౌనిక మదర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు ఈదా రత్నశ్రీ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు.వేసవి దృష్ట్యా పాదచారుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రమును ప్రారంభించినట్లు రత్నశ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ సురేష్ రెడ్డి, సాయి శ్రీనివాస, లాస్య, హారతి రెడ్డి, సుజాత మేఘన, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.19.69 లక్షల చెక్కులు పంపిణీ



**శ్రీకాళహస్తి. పెన్ పవర్. ప్రతినిధి, మార్చ్ 30 :** శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.19.69 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు సంబంధిత చెక్కులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. ఎవరికి ఆపద వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.